# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

సంపుటి : 11   సంచిక : 247   మంగళవారం 29 సెప్టెంబర్ 2026   పేజీలు : 8   ధర : ₹5/-


# డబ్ల్యూపీఎల్ తొలి ఛాంపియన్‌గా రాయలసీమ..

## ఫైనల్లో గోదావరికి షాక్..!

- ఉమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ టైటిల్ రాయలసీమ
- గోదావరి పై 4 వికెట్ల తేడాతో విజయం
- గోదావరి జట్టు 96 పరుగులకే ఆలౌట్
- రాయలసీమ 17.1 ఓవర్లలో లక్ష్యం చేరింది
- శిరీష 4 వికెట్లు.. పద్మజ 39 పరుగులు, 2 వికెట్లు
- సమష్టి ప్రదర్శనతో ట్రోఫీ



ఉమెన్స్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ టైటిల్‌ను రాయలసీమ జన్ స్టార్స్ సొంతం చేసుకుంది. ఫైనల్లో గోదావరి గోల్డెన్ ఈగల్స్ పై 4 వికెట్ల తేడాతో విజయం సాధించి చాంపియన్‌గా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన గోదావరి జట్టు 96 పరుగులకే ఆలౌటైంది. సులు లక్ష్యాన్ని రాయలసీమ జట్టు 17.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి చేదించింది. ఈ విజయాలో ఎ. శిరీష, ఈ. పద్మజ కీలకంగా నిలిచారు. బంతితో శిరీష 4 వికెట్లు పడగొట్టగా, పద్మజ 39 పరుగులు సాధించడంతో పాటు రెండు వికెట్లు తీసుకుంది. ఫైనల్ పోరులో రాయలసీమ సమష్టి ప్రదర్శనతో తొలి సీజన్ ట్రోఫీని అందుకుంది.

## 'అవార్డు తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంది'

### - విరాట్, గిల్ సెంచరీలపై కుల్దీప్ రియాక్షన్




సొంతగడ్డపై వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌ను భారత్ ఘనంగా ఆరంభించింది. తిరువనంతపురం వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. విండీస్ నిర్దేశించిన 297 పరుగుల లక్ష్యాన్ని భారత్ 41.4 ఓవర్లలోనే చేదించింది. విరాట్ కోహ్లి (138* పరుగు), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (111 పరుగులు) అద్భుత సెంచరీలతో అదరగొట్టారు. అయితే ఈ ఇద్దరికే కాకుండా తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు పడగొట్టిన కుల్దీప్ యాదవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. దీనిపై కుల్దీప్ చేసిన కామెంట్స్ ఫుల్ వైరల్ అవుతున్నాయి.

## అథ్లెట్ల జోరు.. పతక పోరు

- ఆసియా క్రీడల్లో భారతకు మరో పతకాలు
- ఇద్దరు స్వాప్ ప్లేయర్లకు వెండి పతకాలు
- పలు విభాగాల్లో మూడు బ్రాంజ్ పతకాలు
- లాంగ్ జంప్‌లో ఆన్సీ సోజన్‌కు రజతం
- హైజంప్‌లో సర్వేష్ కుశారే చరిత్ర
- డెకథాన్‌లో తేజస్విని పతకం
- పారుల్ చౌదరి, హరిత భాద్రా బ్రాంజ్‌లు









అథ్లెట్లు అదిరిపోయే ప్రదర్శనతో ఆసియా క్రీడల తొమ్మిదో రోజు భారత్ పతకాల మోత మోగించింది. ఆదివారం దేశానికి 'పసిడి మురిపెం' తీరకపోయినా ఇద్దరు స్వాప్ ప్లేయర్లు, మరో ఇద్దరు అథ్లెట్లు వెండి వెలుగులు పంచగా వేర్వేరు క్రీడాంశాల్లో ముగ్గురు అథ్లెట్లు కంచు మోత మోగించారు. మహిళల లాంగ్ జంప్‌లో ఆసీ సోజన్ ఎడ్లాప్పిలి తృటిలో స్వర్ణం కోల్పోగా మెన్స్ హైజంప్‌లో సర్వేష్ కుశారే రజతం గెలిచిరాడు. అలాగే డెకథ్లాన్‌లో తేజస్విని, స్టీపుల్ చేజ్‌లో పారుల్ చౌదరి, 200 మీటర్ల పరుగు పందెంలో హరిత భాద్రా బ్రాంజ్ పతకాలు సాధించారు.

## ఆనందికి రెండు స్వర్ణాలు



- రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్‌లో ఆనంది సత్తా
- కమాపూర్‌కు రెండు బంగారు పతకాలు
- 400 మీటర్లు, 200 మీటర్లలో ప్రథమ స్థానం

రాష్ట్రస్థాయి జూనియర్ చాంపియన్‌షిప్ అథ్లెటిక్స్ పోటీలల్లో పెద్దపల్లి జిల్లా కమాపూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లిఆనంది రెండు స్వర్ణాలు సాధించింది. హనుమకొండలో ముగిసిన రాష్ట్ర స్థాయి 12వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ జూనియర్ చాంపియన్ షిప్ పోటీలల్లో ఆమె అండర్-18 విభాగంలో 400 మీటర్లు, 200 మీటర్ల రన్నింగ్ రేసులో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలను గెలుచుకుంది.

## సందీప్ రెడ్డి వంగా 'రోమాంచకం'



సెనేస్షనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తాజా ప్రాజెక్ట్ 'రోమాంచకం'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కథ, టైటిల్ వినగానే సరికొత్త అనుభూతి కలిగించే సినిమా అంటూ సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. త్వరలో అధికారిక ప్రకటన రానుంది.

## 'సుమతి' లేకుండానే 'కల్కి 2?



ప్రభాస్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'కల్కి 2' పై కొత్త చర్చ మొదలైంది. తొలి భాగంలో ప్రాధాన్యం పొందిన సుమతి పాత్ర రెండో భాగంలో లేదన్న వార్తలు సోషల్ మీడియాలో హల్చల్‌చేస్తున్నాయి. దీంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.